జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, జులై 30, 2026 పేజీలు: 8

## జూరాల కుడి కాలువకు
# సాగునీరు విడుదల



**గద్వాల,జూలై 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలో ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణా నదికి ప్రత్యేక పూజలు చేశారు. కాలువలోకి నీరు విడుదల కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముందుగా ప్రజలకు గురు పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు. సాగునీటి విడుదలకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వాకిటి శ్రీహరి, సహచర ఎమ్మెల్యేలకు గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది తగినంత వర్షపాతం లేకపోవడంతో నీటి లభ్యతపై ఇబ్బందులు ఉన్నప్పటికీ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సాగునీటిని విడుదల చేసిందన్నారు. ఉమ్మడి పాలమూరు ప్రాంతానికి

## కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
### గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలి



**నారాయణపేట ప్రతినిధి జులై 29 (ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలంలోని కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా వార్డు, ప్రయోగశాల, ఫార్మసీ, టీకాల నిల్వ గది, వ్యాక్సినేషన్ విభాగాలను పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీ విధుల్లో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వివరణ కోరారు. నారాయణపేటలో జరుగుతున్న సమావేశానికి హాజరైనట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మహిళా వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణితో కలెక్టర్ మాట్లాడి, ఆమె ఆరోగ్య పరీక్షల నివేదికలను పరిశీలించారు. గర్భిణి రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వెంటనే అప్పక్‌పల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి, గర్భిణికి అవసరమైన టీఫా స్కానింగ్

## జిల్లా వినియోగదారుల ఫోరమ్‌కు
# త్వరలోనే అనువైన భవనం
### - ప్రభుత్వ భవనాల్లో తగిన స్థలాన్ని గుర్తించి ఏర్పాటు చేస్తాం : కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, జూలై 29 ( ప్రజాజ్యోతి బ్యూరో): జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (వినియోగదారుల ఫోరమ్)కు త్వరలోనే అనువైన భవనాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న కార్యాలయాన్ని మరింత అనువైన ప్రభుత్వ భవనానికి తరలించే అంశంపై కమిషన్ న్యాయ అధికారి అనురాధ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు, సీనియర్ న్యాయవాదులతో కలెక్టర్ సమావేశమై చర్చించారు. కొత్త భవన నిర్మాణానికి ఇప్పటివరకు నిధులు

## మహబూబ్‌నగర్ గౌరవాన్ని
# దెబ్బతీయొద్దు..

జాతీయ సదస్సు పాలమూరు యూనివర్సిటీలోనే నిర్వహించాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



# కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



పరీక్షలు నిర్వహించి, నివేదికను మెడికల్ ఆఫీసర్ ద్వారా తనకు పంపించాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. గతంలో బయోమెడికల్ వ్యర్థాల సేకరణకు వాహనం వచ్చేదని, ప్రస్తుతం రావడం లేదని వైద్య సిబ్బంది తెలిపారు. అలాగే విద్యుత్ సరఫరా లేకపోవడంతో వ్యాక్సినేషన్ సేవలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు వివరించారు.

దీనిపై స్పందించిన కలెక్టర్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ వాహనం ఎందుకు రావడం లేదని డీఎంఅండ్హెచ్వోను ప్రశ్నించారు. సంబంధిత ఏజెన్సీకి వెంటనే నోటీసు జారీ చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బయోమెడికల్ వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. వెంటనే డీఈఈను ఆరోగ్య కేంద్రానికి పంపించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన

అనంతరం కోటకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు మరో ఉపాధ్యాయుడు జాజాపూర్లో జరుగుతున్న శిక్షణకు హాజరయ్యారని, ఒక ఉపాధ్యాయుడు సెలవులో ఉండగా, మరో ఉపాధ్యాయురాలు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైనట్లు ఉపాధ్యాయులు వివరించారు.

ఆరో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించి, వారి అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు. అనంతరం డైనింగ్ హాల్ను పరిశీలించి, పదో తరగతి విద్యార్థులతో భౌతిక శాస్త్రం పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు.

గత విద్యా సంవత్సరంలాగే ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించే లక్ష్యంతో చదవాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రోత్సహించారు. తరగతి గదిలోని విద్యార్థులతో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో పోటీ ఉంటుందని గుర్తుంచుకుని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అదే రోజు పునశ్చరణ చేస్తే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు నిరాశ చెందకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు ఆర్థిక స్వావలంబన సాధించి, తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలని ప్రోత్సహించారు.

చివరగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వంటగది వద్ద అపరిశుభ్రతను గమనించి శుభ్రత పాటించాలని సూచించారు. ఎంపీడీవో పాఠశాలను తరచూ సందర్శించాలని ఆదేశించడంతో పాటు, వంటగదిలో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలోని చేనేత కార్మికుడి ఇంటిని సందర్శించిన కలెక్టర్, అక్కడ తయారవుతున్న సిల్క్ చీరలను పరిశీలించారు. చీరల తయారీకి అవసరమైన ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం, మార్కెటింగ్, విక్రయాల వివరాలను గ్రామానికి చెందిన మాస్టర్ వీవర్ పడాకుల శ్రీనివాస్ కలెక్టర్కు వివరించారు.

## మహబూబ్నగర్ గౌరవాన్ని

# దెబ్బతీయొద్దు..

**మహబూబ్నగర్, జూలై 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
విజన్ ఇండియా--2047 జాతీయ సదస్సును పాలమూరు విశ్వవిద్యాలయం నుంచి ఇతర జిల్లాకు తరలించడం మహబూబ్నగర్ ప్రతిష్టను దెబ్బతీసే చర్య అని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. మహబూబ్నగర్లో నిర్వహించాల్సిన సదస్సును కాన్హా శాంతివనానికి మార్చడం వెనుక ప్రభుత్వం వైఫల్యం, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు పేదరికానికి కేరాఫ్ అడ్రస్గా ఉన్న మహబూబ్నగర్ను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి, అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దామని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వలస వచ్చి జీవనం సాగించే స్థాయికి జిల్లా ఎదిగిందని పేర్కొన్నారు.పాలమూరు విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయి సదస్సు నిర్వహించే అవకాశం రావడం జిల్లాకు గర్వకారణమని, అలాంటి అవకాశాన్ని ప్రభుత్వం సద్వినియోగం చేసుకోకుండా వసతి సౌకర్యాల పేరుతో సదస్సును తరలించడం బాధాకరమన్నారు. విద్యా హబ్గా మహబూబ్నగర్ను అభివృద్ధి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. సదస్సు నిర్వహణ నిర్ణయం విశ్వవిద్యాలయ వీసీ లేదా రిజిస్ట్రార్ పరిధిలో ఉండదని, ఇది ప్రభుత్వం, ఉన్నతాధికారులు తీసుకోవాల్సిన నిర్ణయమని స్పష్టం చేశారు. ఈ అంశంలో వీసీపై నిందలు మోపడం సరికాదన్నారు. టూరిజం మంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితులు ఉండటం విచారకరమన్నారు. గతంలో పరిశ్రమలు, ఎయిర్పోర్టు, మెడికల్ హబ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మహబూబ్నగర్ బస్టాండ్ వద్ద రెండు భారీ కాన్ఫరెన్స్ హాళ్లు, 350 గదులతో టూరిజం హోటల్, మన్యంకొండ వద్ద 100 గదుల హోటల్ నిర్మాణాలను ప్రారంభించామని, అయితే వాటిని పూర్తి చేయకపోవడం వల్లే నేడు వసతి సమస్య ఎదురవుతోందని ఆరోపించారు.

గతంలో అందాల పోటీలకు వచ్చిన పోటీదారులను హైదరాబాద్ నుంచి బస్సుల్లో తీసుకొచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు జాతీయ సదస్సు ప్రతినిధులను కూడా హైదరాబాద్లో వసతి కల్పించి మహబూబ్నగర్కు బస్సుల్లో తీసుకురావచ్చని సూచించారు. ఏప్రిల్ నెలలోనే మంత్రి చొరవ తీసుకుని సమీక్ష నిర్వహించి ఏర్పాట్లు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. సదస్సుకు వచ్చే ప్రతినిధులకు హైదరాబాద్లో వసతి, భోజన ఏర్పాట్లు చేసి, మహబూబ్నగర్కు రవాణా సౌకర్యం కల్పించేందుకు అవసరమైతే తాను ఎకరం భూమి అమ్మైనా సహకరిస్తానని ప్రకటించారు. రెండు రోజుల సదస్సును పూర్తిగా పాలమూరు విశ్వవిద్యాలయంలోనే నిర్వహించాలని, ఒక రోజు కాన్హా శాంతివనంలో, మరో రోజు యూనివర్సిటీలో నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా వచ్చి పరిస్థితిని సమీక్షించి మహబూబ్నగర్లోనే సదస్సు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చేయలేకపోతే జిల్లా గౌరవం కోసం అన్ని ఏర్పాట్లకూ తాను సహకరిస్తానని స్పష్టం చేశారు. జిల్లాకు రావాల్సిన ఎయిర్పోర్టు, బుల్లెట్ ట్రైన్ వంటి అవకాశాలు ఇప్పటికే కోల్పోయామని, కనీసం ఇప్పుడు లభిస్తున్న అవకాశాలను కూడా ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవడం లేదని విమర్శించారు. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తున్న నేపథ్యంలో ఆ నీటిని ఆంధ్రప్రదేశ్కు విడుదల చేయకుండా జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. జూరాల కుడి, ఎడమ ప్రధాన కాలువలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని కోరారు. కాలువలకు నీరు విడుదల చేయాలని రైతుల తరపున ఒత్తిడి తీసుకురాగానే ప్రభుత్వం స్పందించిందన్నారు.పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని నిల్వ చేసుకునే అవకాశాలు ఉన్నాయని, కనీసం ఒక పంపును వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలు లేకున్నా 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారని గుర్తు చేశారు.చివరగా, ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంపు అంశంపై రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసి పోరాటం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

## సర్ ఓటర్ విజయవంతం

కృష్ణా మండలంలోని ముడుమాల్ గ్రామ పంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్వేను 100 శాతం పూర్తి చేసిన సందర్భంగా బుధవారం గ్రామ జీపీఓ, బీఎల్ఓ, బీఎల్ఏలను. అభినందించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ కే బల్ రాజ్ ఉపసర్పంచ్ జీ రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో జరిగింది. ప్రజల సహకారంతో సర్వే విజయవంతంగా పూర్తయిందని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## జూరాల కుడి కాలువకు సాగునీరు విడుదల

చెందిన ముఖ్యమంత్రి రైతుల సమస్యలను బాగా అర్థం చేసుకుని పంటల సాగుకు అవసరమైన సమయంలో నీటిని అందిస్తున్నారని పేర్కొన్నారు.రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించి రెండు పంటలకు సరిపడేలా ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి జూరాల ప్రాజెక్టుకు అందిస్తున్నట్లు తెలిపారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీరు అవసరమయ్యే పంటల కంటే తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని,వ్యవసాయ శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటలనే ఎంచుకోవాలని రైతులకు సూచించారు.కూరగాయలు,పండ్లు, ఆకుకూరలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని,రైతులు వ్యవసాయ అధికారులకు సహకరించాలని కోరారు.ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఎలాంటి అపోహలకు గురికాకుండా ధైర్యంగా సాగు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు.నడిగడ్డ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జూరాలకు వస్తున్న వరద నీటిని వినియోగించుకునేందుకు నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ర్యాలంపాడు,గూడెందొడ్డి పంపు మోటార్లను ఇప్పటికే ప్రారంభించామని,రిజర్వాయర్ల ద్వారా కాలువలకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,జిల్లా నాయకులు,అధికారులు,రైతులు,కార్యకర్తలు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వినియోగదారుల ఫోరమ్‌కు త్వరలోనే అనువైన భవనం

మంజూరు కాలేదని పేర్కొన్న కలెక్టర్, జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భవనాల్లో ఫోరమ్‌కు అనువైన భవనాన్ని గుర్తించి త్వరితగతిన అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, సీనియర్ న్యాయవాదులు చంద్రమౌళి, ప్రభుత్వ న్యాయవాది (జీపీ) శ్రీనివాస్ గౌడ్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సబితా, చక్రవర్తి, చెన్నయ్య గౌడ్, మహేష్ కుమార్, వంశీకృష్ణ, కృష్ణవంశీ, సృజన్ కుమార్, భాస్కర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

కల్వకుర్తి జులై 29 ప్రజా జ్యోతి: గ్రామాల అభివృద్ధికి సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో గీత అధ్యక్షతనకు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను గుర్తించి నెల రోజుల్లో పరిష్కరించాలని సర్పంచ్ ను అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అన్నారు.

**విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం**

ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా ఇస్తున్నామని చెప్తున్నా, ఫీల్డ్‌లో మాత్రం రోజుకు 5 గంటల పాటు కరెంటు కోతలు విధిస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల సర్వసభ్య సమావేశంలో విద్యుత్ సమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పుడు ఎమ్మెల్యే డీఈ, ఏఈలను నిలదీశారు.గ్రామాల్లో రోజుకు 4 నుండి 5 గంటల పాటు అనుకోకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారని సర్పంచులు ఫిర్యాదు చేశారు. దీనివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యుత్ సమస్యలపై ప్రతి విషయం మా దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . ఈ సమావేశంలో ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, గ్రామ సర్పంచులు మండలాధికారులు తదితరులు ఉన్నారు.



# సమస్యలను పరిష్కరించాలి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సర్పంచులు కోరారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సమావేశాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన సర్పంచులు మండల స్థాయి అధికారులతో నిర్వహించారు మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై శాఖల వారిగా చర్చించారు సమస్యలపై అధికారులు వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం కృషి చేయాలని లక్ష్మప్ప తెలిపారు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని తీగలు వేలాడుతూ ప్రమాదపరితంగా ఉన్నాయని లైన్మెన్లు సమస్యలపై స్పందించడం లేదని సర్పంచులు అధికారుల దృష్టికి తెచ్చారు రేషన్ కార్డు లోని సభ్యులందరూ కేవైసీ చేయించుకోవాలని లేకుంటే ఆగస్టు నుంచి రేషన్ కట్ అవుతుందని ఈ విషయమై సర్పంచులు ప్రజలకు తెలిపాలని తాసిల్దార్ ఖజా మైనుద్దీన్ తెలిపారు గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరిగా రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రధానంగా సంగినేనిపల్లి గ్రామంలో 30 వేల లీటర్లు నీళ్లు అవసరం ఉండగా సగం కూడా రావుకపోవడంతో తాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సర్పంచ్ జయంతి బొల్లారంలో సమస్య ఉందని సర్పంచ్ సుదర్శన్ రెడ్డిలు అధికారుల దృష్టికి తెచ్చారు వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రిడ్డు అధికారి నరేష్ ను ప్రత్యేక అధికారి ఆదేశించారు వర్షాకాలంలో మలేరియా డెంగీ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు చిన్నపిల్లలకు





వాహనాలు ఇవ్వకూడదని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై నరేష్ తెలిపారు ఈ సమావేశంలో చర్చించిన సమస్యలను మళ్లీ 45 రోజుల కు నిర్వహించే సమావేశం వరకు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు

# గడువులోగా సర్ ప్రక్రియ 100% పూర్తి చేయాలి

**- బీఎల్ఏ-2లు ప్రతి ఇంటికీ చేరాలి**

**- మండల నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, జూలై 29 (ప్రజాజ్యోతి):**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల సర్వే ప్రక్రియను గడువులోగా నియోజకవర్గంలో 100 శాతం పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని సర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. మండల స్థాయి నాయకులు ప్రత్యేక దృష్టి సారించి బీఎల్ఏ-2 ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పూర్తి ఉత్సాహంతో పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గడువు చాలా తక్కువగా ఉన్నందున అందరూ సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి కార్యకర్తే బలమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఐక్యత, క్రమశిక్షణ, సమన్వయంతో పనిచేసినప్పుడే విజయం సాధ్యమవుతుందని చెప్పారు. బీఎల్ఏ-2 ప్రతినిధులు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి



ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల నాయకులు బీఎల్ఏ-2ల పనితీరును ప్రతిరోజూ సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జి శత్రురావు బుజ్జి, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, బీఎల్ఏ-2 ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

**-స్నేహితులుంటే ఐశ్వర్యం ప్రాప్తిస్తుంది -ఏటిగడ్డ శ్రీనివాసులు**



**నాగర్ కర్నూల్ : జులై 29 (ప్రజా జ్యోతి)**

స్నేహితులు ఉంటే ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఐశ్వర్యం ప్రాప్తిస్తాయని చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఏటిగడ్డ శ్రీనివాసులు అన్నారు.బుధవారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా చేయూత వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1960 లో ఒకరికి వందమంది స్నేహితులుండే వారని 90లో50 మందికి చేరిందని 2020 లో పదిమంది స్నేహితులు కలిగి ఉంటున్నారని అన్నారు.స్నేహితులు ఉంటే సామాజికపరమైన లాభాలు ప్రతి ఒక్కరికి చేకూరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో రాగిశెట్టి పుల్లయ్య,శ్రీకాంత్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ : జులై 29 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్‌కు చెందిన బూర్గుల నరసింహారావు గత 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు దత్త జయంతి,కార్తీక పౌర్ణమి,అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఓ రోజు 150 మంది రోగి సహాయకులకు అన్నప్రసాదం,స్వీట్లు, మజ్జిగ,పండ్లను పంపిణీ చేస్తున్నట్లుతెలిపారు.అందులో భాగంగానే బుధవారం గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద,మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అరుణ,మహతి,గురునాథ్ గౌడ్,డెస్క్ఇంచార్జ్‌టి.యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# నర్వలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నర్వ జులై 29 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం రైతు వేదికలో బుధవారం కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను , మండల అధికారులు ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ మల్లారెడ్డిలు అందజేశారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి , మండల ఎంపీడీవో శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి , పోలీస్ జగన్ మోహన్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు శరణప్ప , మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బద్దిపల్లి రాజారెడ్డి ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పి అశోక్ గౌడ్ , నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దల ఆంజనేయ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఉచిత కంటి శిబిరంలో 78 మందికి పరీక్షలు

**-35 మందికి కంటి ఆపరేషన్లు**

నాగర్ కర్నూల్ : జులై 29 (ప్రజా జ్యోతి)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం 102 గది లోనిర్వహించిన కంటి చికిత్స శిబిరాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎన్.భరత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 35 మందిని గుర్తించి ప్రత్యేకఅంబులెన్స్ లో మహబూబ్ నగర్ లోని లయన్‌రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి సూచనలు చేసి,మందులు అందజేసి ప్రతి ఒక్కరు జీవితకాలం కంటి చూపును కలిగి ఉండుటకు నిత్యభోజనంలో విటమిన్-ఏ తో కూడిన ఆహార పదార్థాలైన క్యారెట్,ఆకుకూరలు,చేపలు అధిక మొత్తంలో భుజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి కొర్ర బాలాజీ,హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి శ్రీనివాస్,మలిపెద్ది సురేష్,సాయి పాల్గొన్నారు.



# మల్దకల్ శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి ఆలయంలో వైభవంగా శ్రీనివాస కల్యాణం

**మల్దకల్ జూలై 29(ప్రజా జ్యోతి):**

ఆదిశిలా క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(శ్రీ తిమ్మప్ప స్వామి) దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు,ఆర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కల్యాణ మండపంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాస స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు,వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.మిట్టదొడ్డి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి దంపతులు, శేషంపల్లి గ్రామానికి చెందిన ధర్మారెడ్డి దంపతులు కల్యాణోత్సవానికి దాతలుగా వ్యవహరించారు.సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని నాగంపల్లి గ్రామానికి చెందిన సరోజమ్మ--దౌలన్న దంపతులు,తాటికుంటకు చెందిన డాక్టర్ ఎన్.సుప్రజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం కల్యాణోత్సవం,రథోత్సవ సేవలను నిర్వహించిన దాతలకు స్వామివారి శేషవస్త్రం,చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ తరపున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు,దేవస్థానం ఈవో సత్య చంద్రారెడ్డి,శశాంక్ దాస్,అర్చకులు రమేష్,రవి, ప్రద్యుమ్న,వాల్మీకి పూజారులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జలసిరి కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలి

**గద్వాల జూలై 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి నూకరాజు అధికారులను ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల సమావేశంలో భాగంగా బుధవారం గద్వాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి నూకరాజు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలంలో అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ఎంపీడీవో,ఎంపీవోలు మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు,వివిధ శాఖల పనుల పురోగతిపై ప్రగతి నివేదికలను సమర్పించారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారి, మిషన్ భగీరథ ఏఈ,మండల విద్యాధికారి (ఎంఈఓ),రెవెన్యూ,విద్యుత్,పశుసంవర్ధక, హౌసింగ్,ఐసీడీఎస్,ఏపీఓ,ఏపీఎం తదితర శాఖల అధికారులు తమ శాఖల పనుల పురోగతిని వివరించారు.ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన వివిధ సమస్యలు,ప్రజా అవసరాలపై సంబంధిత అధికారులు స్పందించి వివరణలు





అందించారు.రానున్న మండల సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి ఎజెండాతో హాజరుకావాలని,ప్రతి అధికారి సేవా నియమావళికి అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని నూకరాజు సూచించారు.ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు,సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,వీబీజీ--రామ్‌జీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన శ్రవణ పరీక్షా శిబిరం

### -ప్రతి ఒక్కరు శ్రవణ పరీక్షలు చేయించుకోవాలి
### -విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్

**నాగర్ కర్నూల్ : జులై 29 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం ఉచిత శ్రవణ పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని అధ్యక్షుడు ఎస్.శ్రీధర్ ప్రారంభిస్తూ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎక్కువవయస్సు ఉన్నవారు సామర్థ్యాన్ని కోల్పోయే అవకాశముందని ఐనా దానిని పట్టించుకోకుండానిర్లక్ష్యం చేస్తున్నారని, అదేవిధంగా చెవికి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరు నెలలకు ఓ సారి శ్రవణ పరీక్ష చేయించుకుని జాగ్రత్తలు తీసుకుని వినికిడిశక్తిని కాపాడుకోవాలని అన్నారు.అనంతరం ఆడియాలజిస్ట్ డా.ప్రశాంతి మాట్లాడుతూ చెవులు చాలాసున్నితమైన అవయవాలని ప్రతి ఒక్కరు తమశ్రవణశక్తిని కాపాడుకోవాలని,ప్రధానంగా చెవిలో ఇతర వస్తువులను పెట్టి గుబిలి తీయడం లాంటివి చేయవద్దని,చెవులు ఎప్పుడు తడి లేకుండా పొడిగా ఉంచుకోవాలని, సొంత వైద్యం చేసుకోకుండా వైద్యులను సంప్రదించి సకాలంలో



వైద్యసహాయం పొందాలని తద్వారా చెవిని రక్షించుకుంటూ వినికిడిశక్తిని కాపాడుకోవచ్చున్నారు.ఈ శిబిరంలో 30 మంది వృద్ధులైన విశ్రాంత ఉద్యోగులకు అధునాతన యంత్రాల సహాయంతో వి నికిడి శక్తి పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది,ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు శ్రీధర్,ప్రధాన కార్యదర్శి వెంకటశెట్టి,బొడ్డు పాండు,కృష్ణారెడ్డి,కృష్ణయ్య, పాండురంగయ్య,సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలపై బీజేపీ పోరు

### - స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
### - విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టిన బీజేవైఎం

**వనపర్తి, జూలై 29 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ, యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో “ఫీజుల బకాయి--బీజేపీ లడాయి” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ సమస్యలను బీజేపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం



నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేవైఎం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అరవింద్, 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోపీనాథ్, చిన్న రాయుడు, చందు, నవీన్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు.

# ఉందేకోడులో పాముకాటుకు గురై వ్యక్తి మృతి

**నర్వ జులై 29 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం ఉందే కోడు గ్రామంలో పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రోజు మాదిరిగానే తమ ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో మృతుడు మట్టి చిన్న నరసింహులుకు తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఏదో కరిసినట్లు అనుమానం రాగ భార్య కొడుకులను లేపి ఈ విషయం తెలిపారు, అప్పుడే వారు వేసుకున్న దుప్పట్లను దులుపగా అందులోనుంచి కట్లపాము కింద పడటంతో కొడుకు వంశీ ఆపామును కర్రతో కొట్టి చంపారు, అనంతరం 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా చికిత్స నిమిత్తం ఆయనను మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడు మొట్టేసిన నరసింహులు భార్య లలిత, కొడుకులు, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు, వర్షాకాలంలో తరచూ ఇలాంటి సంఘటన జరుగుతుంటాయి కాబట్టి అందరూ జాగ్రత్త పడాలని మండల ప్రజలు కోరుతున్నారు



# కీర్తిశేషులైన చిన్నారి లహరి జ్ఞాపకార్థము స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ



**నారాయణపేట ప్రతినిధి జులై 29 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రమణ కూతురు కీర్తిశేషులైన చిన్నారి లహరి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజ్ మాట్లాడుతూమనిషి జీవితంలో క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి మరియు సర్వతోముఖ అభివృద్ధికి అత్యంత కీలకం. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, ఒత్తిడిని తగ్గించి, సమాజంలో కలిసి పనిచేసే తత్వాన్ని, నాయకత్వ లక్షణాలను మరియు క్రమశిక్షణను పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి.బలమైన కండరాలు: ఎముకలు, కండరాలు దృఢంగా మారుతాయి.రక్త ప్రసరణ: గుండె పనితీరు మెరుగై రక్త సరఫరా సక్రమంగా జరుగుతుంది.బరువు నియంత్రణ: ఊబకాయం దూరమై శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.మానసిక వికాసంఒత్తిడి తగ్గింపు: చదువు లేదా పని ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతనిస్తాయి.ఏకాగ్రత: ఆలోచనా శక్తిని మరియు నిర్ణయాలు తీసుకునే వేగాన్ని పెంచుతాయి.ఆత్మవిశ్వాసం: గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే తత్వాన్ని నేర్పుతాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ్రి రాములు ఉపసర్పంచ్ లక్ష్మణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటకొండ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సునీత భాను ప్రకాష్ నరసింహ నరసింహులు మధుసూదన్ లక్ష్మణ్ నిర్మల మరియు వెంకటప్ప తార్ పాషా అనంత సేన బాలరాజ్ ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు

# యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట ప్రతినిధి జులై 29 (ప్రజా జ్యోతి)**

యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు.గురు పౌర్ణిమ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని షిరిడి సాయిబాబా మందిర ఆవరణలో స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడంతో పాటు, రక్తదాత ఆరోగ్యానికి కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ తరహా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ సామాజిక సేవలో భాగస్వాములవుతున్న స్నేహ మిత్ర మండలి నిర్వాహకులను ఆమె అభినందించారు.అనంతరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయడంతో పాటు ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. రక్తదాతలను, శిబిర నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.ఈ రక్తదాన శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల రెడ్డి, ఆర్డీఓ రమేష్ సందర్శించారు.



# జనతా వికాస్ పార్టీతో ప్రత్యామ్నాయ రాజకీయాలకు శ్రీకారం

- పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ప్రధాన లక్ష్యం
- జాతీయ అధ్యక్షుడు మల్యాల మురళీధర్ గుప్తా

**వనపర్తి ప్రతినిధి, జూలై 29 (ప్రజాజ్యోతి):**
దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించాలనే లక్ష్యంతో 'జనతా వికాస్ పార్టీ'ని ఏర్పాటు చేసినట్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్యాల మురళీధర్ గుప్తా తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూలై 20న హయత్‌నగర్ 14వ వార్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన వ్యవస్థాపక సభ్యుల జనరల్ బాడీ సమావేశంలో పార్టీ జాతీయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో మల్యాల మురళీధర్ గుప్తాను జాతీయ అధ్యక్షుడిగా, పొలుమూరి హర్షవర్ధన్‌ను నేషనల్ జనరల్ సెక్రటరీగా, ఎం. అభినయ్‌ను నేషనల్ ట్రెజరర్‌గా ఎన్నుకున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమనే ఉద్దేశంతో మేధావులు, విద్యావంతులు, రైతులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు కలిసి ఈ జాతీయ




రాజకీయ పార్టీని స్థాపించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య, వైద్యం అందించడం, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీల భర్తీ, పారిశ్రామిక అభివృద్ధి, దేశ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయడం పార్టీ ప్రధాన లక్ష్యాలని వెల్లడించారు. పార్టీ జాతీయ, రాష్ట్ర, ఇతర అనుబంధ కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు ఆసిరెడ్డి, ఇస్రంపల్లి సుదర్శన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలోనే విద్యార్థులకు గట్టి పునాది వేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్**
**ఎస్సీఆర్టీ ఆధ్వర్యంలో ప్రాథమికఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ**

**కల్వకుర్తి జులై 29( ప్రజా జ్యోతి)**
విద్యార్థుల భవిష్యత్‌కు ప్రాథమిక విద్యే బలమైన పునాదని, ఆ దశలో అందించే బోధన నాణ్యతే వారి ఉన్నత విద్యతో పాటు జీవిత విజయాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి  ఏ. రమేష్ కుమార్ అన్నారు.
రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి హైదరాబాద్ (ఎస్సీఆర్టీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ (××ూు) కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ముఖాముఖిగా మాట్లాడి శిక్షణలో బోధిస్తున్న అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో అమలు చేయాల్సిన ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరిచే కార్యాచరణ, ప్రతి విద్యార్థిని అభ్యాసంలో భాగస్వామిని చేసే విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ..., ప్రాథమిక విద్యార్థుల్లో చిన్న వయస్సులోనే మంచి అభ్యాస అలవాట్లు పెంపొందితే వారి భవిష్యత్ విద్యాభ్యాసం మరింత సులభంగా సాగుతుందని తెలిపారు. ముఖ్యంగా చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైన చోట వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు. ఒక విద్యార్థి కూడా అభ్యాసంలో వెనుకబడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రతి పాఠశాలలో ప్రతిరోజూ పఠన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నారుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందితే భాషా నైపుణ్యాలు, పదసంపద, భావవ్యక్తీకరణ, అర్థగ్రహణ సామర్థ్యం పెరుగుతాయని, తద్వారా అన్ని సబ్జెక్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. పాఠ్యపుస్తకాలతో పాటు అదనపు పఠన సామగ్రిని కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.
ప్రతి తరగతి గదిని విద్యార్థులు ఆనందంగా నేర్చుకునే అభ్యాస కేంద్రంగా తీర్చిదిద్దాలని డీఈఓ తెలిపారు. కేవలం ఉపన్యాస పద్ధతిలో కాకుండా కార్యకలాపాల ఆధారిత బోధన, కథలు, పాటలు, ఆటలు, చిత్రాలు, బొమ్మలు, బోధనా-అభ్యాస సామగ్రి (టీ.ఎల్.ఎం.) వినియోగం ద్వారా బోధనను ఆసక్తికరంగా మార్చాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా పాల్గొని నేర్చుకునే





అవకాశాలు కల్పిస్తే అభ్యాస ఫలితాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. ఎస్సీఆర్టీ రూపొందించిన శిక్షణా మాడ్యూళ్లను ప్రతి ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న బోధనా పద్ధతులను రోజువారీ బోధనలో వినియోగిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తిచేసేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారికి అదనపు బోధన, ప్రత్యేక తరగతులు, వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించాలని డీఈఓ సూచించారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యాస నైపుణ్యాలను తప్పనిసరిగా సాధించేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థుల అభ్యాసంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని కూడా పెంచాలని తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని డీఈఓ చేప్పారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల అభ్యాస ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో ఆచరణలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# రాజీవ్ గృహకల్ప భవనాలపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మహబూబ్‌నగర్, జూలై 29 (  ప్రజాజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి సమీపంలో ఉన్న రాజీవ్ గృహకల్ప సొసైటీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. భవనాల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన ఆయన, పలు చోట్ల ఓవర్‌హెడ్ నీటి ట్యాంకులు కూలిపోవడంతో పాటు కొన్ని భవనాల పైకప్పులు పాక్షికంగా ధ్వంసమైనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భవనాల ప్రస్తుత పరిస్థితి నివాసితుల భద్రతకు ముప్పుగా మారే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమగ్ర సాంకేతిక (స్ట్రక్చరల్) తనిఖీ నిర్వహించి, నిర్మాణ స్థిరత్వంపై పూర్తి నివేదిక సమర్పించాలని



ఆర్‌డబీ అధికారులను ఆదేశించారు. అలాగే భవనాలు ప్రస్తుతం నివాసయోగ్యంగా ఉన్నాయా? ఇంకా ఎంతకాలం సురక్షితంగా వినియోగించవచ్చో స్పష్టంగా పేర్కొంటూ స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేట్ అందజేయాలని సూచించారు. నివేదిక ఆధారంగా అవసరమైన తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ తనిఖీలో ఆర్‌డీఓ నవీన్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఆర్‌డబీ డివిజనల్ ఇంజనీర్ (డీఈ)తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నర్వలో సజావుగ జరిగిన గ్రామసభ

**జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణాల తీర్మానం**



**నర్వ జూలై 29 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ జరిగింది ,  గ్రామ సర్పంచ్ టీ హనుమంత రెడ్డి అధ్యక్షులతో జరిగిన ఈ గ్రామ సభలో గ్రామ సచివాలయ సభ్యులందరూ పాల్గొన్నారు, గ్రామంలోని ఇంకుడు గుంతల తో పాటు నీటిని వృధా చేయకుండా ఆదా చేయాలనే అంశాలపై చర్చించి వచ్చిన దరఖాస్తులను ఆమోదింపజేసి తీర్మానించారు, 40 ఇంకుడు గుంతలు 15 బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ 10 కామ్యూనిటీ ఇంకుడు గుంతలు 2 మ్యాజిక్ డ్రైన్  పనులు గుర్తించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తెలిపారు,  ఇంకా అవసరమైన వారు గ్రామపంచాయతీలో వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమములో గ్రామ ఉపసర్పంచ్ దండు అజయ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గద్వాల చేనేత చీరల జీఐ గుర్తింపు పరిరక్షణకు అవగాహన శిబిరం

**గద్వాల,జూలై 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
గద్వాల చేనేత చీరలకు లభించిన భౌగోళిక సూచిక (జీఐ) గుర్తింపు ప్రయోజనాలపై చేనేత కార్మికులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న జీఐ అథరైజ్డ్ యూజర్ అవగాహన శిబిరాన్ని నేతన్నలు సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌డీసీ) ప్రాంతీయ ఇన్‌చార్జి బి.ఎస్.గణేశా కోరారు.భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఎన్‌హెచ్‌డీసీ చేనేత రంగ అభివృద్ధి,సంప్రదాయ చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు.ఇందులో భాగంగా జూలై 30న ఉదయం 10.30 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలిలోని శ్రీ మాత అంబా భవాని భవన్ (మాత అంబా భవాని ఆలయానికి ఎదురుగా)లో గద్వాల చేనేత చీరలకు సంబంధించిన జీఐ అథరైజ్డ్ యూజర్ అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.చేనేత రంగ అభివృద్ధి కోసం ఎన్‌హెచ్‌డీసీ నాణ్యమైన నూలును సరసమైన ధరలకు అందించడంతో పాటు సహజ రంగుల (నేచురల్ డైయింగ్) యూనిట్ల ఏర్పాటు,నైపుణ్య శిక్షణ,ఆధునిక డిజైన్‌ల పరిచయం,జీఐ ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ శిబిరంలో జీఐ అథరైజ్డ్ యూజర్ నమోదు విధానం,జీఐ గుర్తింపు వల్ల కలిగే ప్రయోజనాలు,గద్వాల చేనేత చీరల ప్రత్యేకత,మార్కెటింగ్ అవకాశాలు, ఉత్పత్తుల విలువ పెంపు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా,పరిసర ప్రాంతాల చేనేత కార్మికులు,చేనేత సహకార సంఘాల ప్రతినిధులు,సంబంధిత అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 99642 24840 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చిన్నంబావి, జులై 28  (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన ఎల్ఓసీ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు మొత్తం రూ.6 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, ఒంటెల సుధాకర్, బత్తుల మోహన్ యాదవ్, కుమ్మరి బిచ్చన్న, పెద్ద నరసింహ, రాముడు, ఎస్. వెంకటస్వామి, చేనమోని రాముడు, పెద్ద గాలెన్న, బత్తుల నారాయణతో  పాల్గొన్నారు.



# బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలు నిషేధం

**- నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు**
**-ఆర్టీసీ డీఎం ఆర్. రామ్మోహన్ -ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య**





**నారాయణపేట ప్రతినిధి జులై 29 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట కొత్త ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బస్సుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు బస్టాండ్ ఆవరణలోకి ప్రైవేటు వాహనాల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఆర్టీసీ డీఎం ఆర్. రామ్మోహన్, ూవీఎ× గౌతమ్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నారాయణపేట నూతన బస్టాండ్‌లో ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. తనిఖీలలో మొత్తం 50 ప్రైవేటు వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోగా, నిబంధనలు తీవ్రంగా ఉల్లంఘించిన 9 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే మిగిలిన 41 వాహనాలకు మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... బస్టాండ్‌లోకి అనుమతి లేని ప్రైవేటు వాహనాలు ప్రవేశించడం వల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో బస్టాండ్‌ను వినియోగిస్తున్నందున వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేయడం, బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలను తీసుకురావడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని, బస్టాండ్‌లోకి అనవసరంగా ప్రైవేటు వాహనాలు తీసుకురాకుండా ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలను వినియోగించాలని సూచించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం కోసం చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సమస్త మానవాళి సుఖశాంతులతో జీవించాలి





**కల్వకుర్తి జులై 29 (ప్రజా జ్యోతి):**
ప్రపంచంలోని సమస్త మానవాళి సుఖశాంతులతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కృషి దేశం లోని రైతులు ప్రజలు వ్యాపారులు సమాజంలోని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని సంకల్పంతో కల్వకుర్తి పట్టణంలో 91 విశ్వశాంతి మహాయాగం కన్నుల పండుగగా అంగరంగ వైభవ్వేతంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు కార్యక్రమాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. వేదమంత్రోఛరణాలు మారు జీమ్రోగుతున్నాయి. వేద ఘోష కల్వకుర్తి పట్టణంలో అందరికీ వినిపిస్తోంది. హోమాలు, యాగాలు సర్వ మానవాళి మేలుకోసమే జరుగుతున్నాయి. 11 రోజులుగా యాగం నిర్విఘ్నంగా సాగుతోంది. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులతో పాటు యాగ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ దంపతులతో పాటు ప్రముఖులు పాల్గొని చండీ హోమం నిర్వహించారు. హోమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ పాఠశాలల విద్యార్థులు యాగశాల ప్రదక్షణ చేయడంతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం, భక్తి పాటలు పాడడంతో పాటు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. బుధవారం చండీ హోమం, పాశుపత, శ్రీ సుదర్శన, లక్ష్మీనారాయణ హోమములు, సరస్వతి పూజలు, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు యాగ మహోత్సవంలో పాల్గొంటున్నారు. సామూహిక కుంకుమార్చనలో దంపతులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో పండితులు మానవాళి ఆనంద ఉత్సవాలతో ఉండాలని యాగాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో జూలూరు రమేష్ బాబు, బచ్చు రామకృష్ణ, బీచని బాలకృష్ణ,పోలా సురేందర్, మాచిపెద్ది రామస్వామి, జూలూరు ప్రకాష్, కల్మిచర్ల గోపాల్, చిగుళ్లపల్లి సతీష్, పసుల రమకాంత్ రెడ్డి, సంతు యాదవ్, మదన మురళి తదితరులతో పాటు భక్తులు నాయకులు పాల్గొన్నారు.

## అక్షరవనం సందర్శించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్

**కల్వకుర్తి జులై 29 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి పట్టణంలోని అక్షరవనం ఆశ్రమ పాఠశాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ సందర్శించారు అక్షరవనం పాఠశాలలో జరుగుతున్న వినూత్నమైన విద్య గురించి తెలుసుకొని ఇక్కడి విద్యార్థిని విద్యార్థులు స్వయంగా వంట చేసుకుని గోశాల నిర్వహణ గార్డెనింగ్ మరి ఎన్నో లైఫ్ స్కిల్స్ నేర్చుకుంటూ పూర్తిగా పాఠశాల నిర్వహణ చేస్తున్నారని తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు పూర్వకాలంలో భారతీయులు నిర్వహించిన గురుకులాల వలె విద్యార్థులకు విద్యతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందిస్తూ ఎంతో గొప్పగా నిర్వహిస్తున్నారని ఇలాంటి పాఠశాల ఆశ్రమాలు మరెన్నో కావాలని ప్రాక్టికల్ విద్య లేని విద్య విద్య కాదని సనాతన సాంప్రదాయంలో సంస్కృతిలో ఎంతో గొప్ప విద్య దాగుందని తెలియజేశారు. గురుపూర్ణిమ ను పురస్కరించుకొని అక్షర వనం వ్యవస్థాపకులు ఎద్మ మాధవ రెడ్డి కి అక్షర వనం అధ్యాపకులకు సన్మానం చేశారు విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మొదటిసారి కల్వకుర్తికి విచ్చేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జెట్టి వెంకటేష్ గారికి కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ శాలువాతో స్వాగతం పలికారు..

ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ మోర్చా కన్వీనర్ పెరిక సురేష్, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రఘురామయ్య గౌడ్, రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి సుమన్ గౌడ్, ఓబీసీ రాష్ట్ర ట్రెజరరీ ఆకారపు సురేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కౌన్సిలర్ ఏనుగొండ రామకృష్ణ,
బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మాయని రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ గుండోజు గంగాధర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు రమేష్,శ్రీనివాస్,పాండు,కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ం



## గురు పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి

**- సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- గురువుల సేవలను స్మరించుకోవాలని పిలుపు**



**వనపర్తి ప్రతినిధి, జూలై 29 (ప్రజాజ్యోతి):**
గురు పౌర్ణమి సందర్భంగా వనపర్తి మండలం కొత్తకోట శివారులోని శ్రీ సాయిబాబా ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, సమాజానికి సన్మార్గం చూపే గురువులను స్మరించుకోవడమే గురు పౌర్ణమి విశిష్టత అని అన్నారు. భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయంలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత జ్ఞానం, వివేకం, విలువలు, సంస్కారం, ధర్మం, కర్తవ్యబోధ నేర్పి జీవితానికి సరైన దిశను చూపే మహోన్నత వ్యక్తి గురువని చెప్పారు. వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని జరుపుకునే గురు పౌర్ణమి జ్ఞానానికి, ఆధ్యాత్మికతకు, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన వెలుగులు ప్రసాదించే ప్రతి గురువును ఈ పవిత్ర దినాన కృతజ్ఞతతో స్మరించుకోవడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని తెలిపారు. శ్రీ షిర్డీ సాయిబాబా బోధించిన "సబ్కా మాలిక్ ఏక్", ప్రేమ, సేవ, మానవత్వం, సమానత్వం వంటి విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి, దేవరకద్ర నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వి బి జి రామ్ జి' పనుల్లో నాణ్యత, గడువు పాటించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్, జూలై 29 (ప్రజాజ్యోతి):**
జిల్లాలో అమలవుతున్న 'వి బి జి రామ్ జి' పథకం పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వెబ్‌ఎక్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పథకం అమలుపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలో మంజూరైన పనులు, వాటి ప్రారంభం, కూలీల వినియోగం, పనుల పురోగతి, సకాలంలో పూర్తి చేయడం, నాణ్యతా ప్రమాణాల అమలు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అధిక శ్రమ ఆధారిత, ఉత్పాదకతను పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే మన్నికైన సామాజిక ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ, ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, పీడీ హౌసింగ్ ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఓలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఈసీలు పాల్గొన్నారు.



# డాక్టర్ మందా సురేఖ రెడ్డికి కళారత్న అవార్డు

**నాగర్ కర్నూల్ : జులై 29 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రధానో ఉపాధ్యాయురాలు డాక్టర్ మందా సురేఖ రెడ్డి కి "కళా రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించారు. గురు పౌర్ణమి ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్,యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ తెలంగాణ భాషా సాంస్కృతిక, పర్యాటకశాఖ సౌజన్యంతో ప్రథమవార్షికోత్సవం సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి కళారత్న అవార్డుతో సత్కరించారు.మంద సురేఖ రెడ్డి మోటివేషనల్ స్పీచులతో,ఆధ్యాత్మిక ప్రవచనాతో సమాజాన్ని జాగృతం చేస్తున్నందుకుగాను ఆమెకు ఈ గుర్తింపు లభించింది. గురు పౌర్ణమి సందర్భంగా గురువు విశిష్టత,జాతి నిర్మాణంలో గురువు పాత్ర చాలా గొప్పదని సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు మూలం వేదాలు పురాణాలు ఇతిహాసాలు,ఉపనిషత్తులు వాఙ్మయ సంపద భారతజాతిని సత్యం ధర్మం అనే రెండు అంశాలపై నడిపిస్తుందని ఆమె విశ్లేషణాత్మకంగా అందించిన వ్యాసాలు ప్రసంగాలతో ఆమె ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. గురువుకు సమాజంలో ఉన్న స్థానాన్ని విశ్లేషణాత్మకంగా వివరించడంలో ఆమెచూపిన ప్రతిభ అందరిని ఆకట్టుకుంది.ప్రధాని మోడీ కలలు కన్నా విశ్వగురు స్థానాన్ని సాధించాలంటే గురువుల శిష్యుల శక్తిసామర్థ్యాలు దేశానికి అవసరమని శాస్త్ర సాంకేతిక విషయాలన్నీ వేదాలు ఉపనిషత్తులు



భగవద్గీతలో ఉన్నాయని ఆమె వివరించారు.కార్యక్రమాన్ని నిర్వాహకులు డాక్టర్ మల్లెపూల వెంకటరమణ ఫౌండర్,చైర్మన్, బిజెపి కల్చరల్ సెల్ కన్వీనర్ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కల్చరల్ కో-ఆర్డినేటర్ దేవాజ్ఞ సరస్వతి శర్మ,కే.వీ.ఎల్ నరసింహారావు, తేలు విజయ,ప్రేమలత క్షీరసాగర్ రామకృష్ణ తదితర చేతుల మీదుగా కళారత్న అవార్డును అందించి గజమాలతో సత్కరించి మెమొంటోను అందించారు.మంద సురేఖ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.తన ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమర్ధ బోధనతోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**ఉపాధ్యాయుల పాత్ర కీలకం -- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**
**దేవరకద్రలో ఉపాధ్యాయ శిక్షణలో పాల్గొని.. అభివృద్ధి పనులపై సమీక్ష**

**మహబూబ్‌నగర్, జూలై 29 (ప్రజాజ్యోతి):**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమర్థవంతమైన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలను పెంపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.బుధవారం దేవరకద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్‌పీహెచ్‌ఎస్)లో నిర్వహించిన మండల స్థాయి సమగ్ర సేవా-అంతర్గత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు ఆలోచనా సామర్థ్యం, అభ్యాస నైపుణ్యాలు పెంపొందేలా బోధన సాగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని గుర్తించి, వారికి అనుగుణంగా బోధన అందించడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అన్నారు.అనంతరం దేవరకద్ర




మండల పరిషత్ కార్యాలయంలో జలసిరి, వీబీజీ--రామ్--జీ తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు, ఫైనాన్స్ అసిస్టెంట్లు, ఎగ్జిక్యూటివ్ కమిటీల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, లక్ష్యాల సాధన, నాణ్యతా ప్రమాణాలు, పెండింగ్ అంశాలను సమీక్షించిన అదనపు కలెక్టర్, అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు, ఫైనాన్స్ అసిస్టెంట్లు, ఎగ్జిక్యూటివ్ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ

**- బీసీ రిజర్వేషన్లు లేకుండా మహిళా బిల్లు, డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తామని స్పష్టం**

**మహబూబ్‌నగర్, జూలై 29 ( ప్రజాజ్యోతి బ్యూరో)**
దేశవ్యాప్తంగా బీసీల హక్కుల సాధన కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీసీలను ఏకం చేసి, గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవన్‌లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్‌ను బీసీ, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ ఓబీసీ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఢిల్లీ, ముంబై, నాగ్‌పూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్‌సర్, గోవా నగరాల్లో మహాసభలు నిర్వహించామని, ఈసారి బెంగళూరులో జరిగే సమావేశానికి దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఓబీసీ ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. జాతి జనగణనలో బీసీ కుల గణన చేపట్టడం, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించడం, జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచడం, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై జాతీయ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు, డీలిమిటేషన్ అంశాలను ముందుకు తీసుకురావాలని చూస్తోందని పేర్కొంటూ, బీసీలకు రాజకీయ రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా అలాంటి బిల్లులను ఆమోదించకూడదని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ వల్ల బీసీలకు రాజకీయంగా ప్రయోజనం ఉండదని, బీసీల ఆకాంక్షలను ప్రభుత్వం పట్టించుకోకపోతే దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముకురాల చంద్రశేఖర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, కోఆర్డినేటర్ కొప్పుల చందు గౌడ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి జ్ఞానేశ్వర్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు వేణు గౌడ్ మధు తదితరులు పాల్గొన్నారు.




# 1930కు వెంటనే ఫిర్యాదు చేస్తే సైబర్ మోసపోయిన నగదు తిరిగి పొందే అవకాశం

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: బాలానగర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి**

**బాలానగర్, జూలై 29 ( ప్రజాజ్యోతి ):**
సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలానగర్ గ్రామంలో గ్రామస్థులకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపే ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, లోన్ యాప్‌ల ఉచ్చులు, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, ఫేక్ లింకులు పంపించడం, సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా నకిలీ సందేశాలు పంపించడం, డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరించడం వంటి మోసాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే స్పందించడం అత్యంత కీలకమని, ముఖ్యంగా "గోల్డెన్ అవర్" అయిన తొలి గంటలోనే 1930



హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి, అలాగే www.cybercrime.gov పోర్టల్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఇలా తక్షణమే స్పందించడం ద్వారా మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని వివరించారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు లేదా పెట్టుబడి ఆఫర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, అప్రమత్తతే సైబర్ నేరాలకు ఉత్తమ నివారణ అని ఎస్ఐ నరేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం

**- ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ 94.35 శాతం పూర్తి**
**- చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ఫారాలు సమర్పించాలి: ఈఆర్ఓ జె.ఎల్.బి. హరిప్రియ**

**మహబూబ్‌నగర్, జూలై 29 (ప్రజాజ్యోతి బ్యూరో):**
జడ్చర్ల శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్‌లు) డిజిటైజేషన్ పనులు 94.35 శాతం పూర్తయ్యాయని రెవెన్యూ అదనపు కలెక్టర్, జడ్చర్ల శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) జె.ఎల్.బి. హరిప్రియ తెలిపారు.
బుధవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ బూత్స్) ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ, ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా సమర్పించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. గడువు సమీపించే సమయంలో పోర్టల్, మొబైల్ యాప్‌లపై అధిక రద్దీ ఏర్పడి ఫారాల సమర్పణలో జాప్యం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా ఫారాలు సమర్పించడం వల్ల ఇబ్బందులు నివారించవచ్చని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్, ఊర్కొండ మండలాల తహసీల్దార్లు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు), జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, అదనపు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, అలాగే జడ్చర్ల శాసనసభ నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.



# ముచ్చింతల జెడ్పీహెచ్ఎస్‌లో అదనపు కలెక్టర్ పర్యటన

**- హరితహారంలో పాల్గొని.. ఎస్ఐఆర్-2026 విజయవంతం చేసిన బీఎల్ఓలకు సన్మానం**

**- చదువే విజయానికి పునాది.. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచన**





**మహబూబ్‌నగర్, జూలై 29 (ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం సి.సి.కుంట మండలం ముచ్చింతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)ను సందర్శించారు. ఈ సందర్భంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా గుంతల తవ్వకం, మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన బూత్ లెవల్ అధికారులను అభినందించి సన్మానించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో అధికారులు చూపిన అంకితభావాన్ని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన అదనపు కలెక్టర్ వారి విద్యా ప్రగతి, అభ్యాస అనుభవాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతల పట్ల కూడా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ అధికారులు, బూత్ లెవల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులను ఎదుర్కొనే సాగు పద్ధతులపై రైతులకు ఆత్మ శిక్షణ

## గండీడ్ రైతు వేదికలో శాస్త్రీయ వ్యవసాయ విధానాలపై నిపుణుల అవగాహన



**గండీడ్, ప్రజాజ్యోతి:**

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ రైతు వేదికలో ఆత్మ (ఉపహా) ఆధ్వర్యంలో "వాతావరణ అనుకూల పంటల సాగు విధానాలు" అంశంపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించి పంటల దిగుబడులను పెంచడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకునే మార్గాలపై వ్యవసాయ నిపుణులు రైతులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపిక, పంటల మార్పిడి, నేల తేమ సంరక్షణ, నీటి యాజమాన్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు, సాంకేతిక సేవలను సద్వినియోగం చేసుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రాంపాల్ మాట్లాడుతూ, వాతావరణానికి అనుగుణమైన సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ముందస్తు ప్రణాళికతో సాగు చేయడం అత్యంత అవసరమని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా. కళ్యాణి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం, తక్కువ నీటి అవసరమున్న పంటల సాగు, సమగ్ర పంటల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, సేంద్రియ ఎరువుల వినియోగం, సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత వంటి అంశాలపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ పంటల సంరక్షణకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాధమ్మ, సర్పంచ్ భగవంత్ రెడ్డి, ఉపసర్పంచ్ చెన్నయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు సమత, రక్షిత, మౌనిక, ప్రీతి సుధ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి, వాతావరణ అనుకూల

# సల్కర్‌పేట్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు డా. వెన్న ఈశ్వరప్ప హామీ

**-గ్రామస్థుల విజ్ఞప్తికి సానుకూల స్పందన**

**- విగ్రహ ఏర్పాటు బాధ్యత నాదేనని భరోసా**

**గండీడ్, ప్రజాజ్యోతి:**

గండీడ్ మండలంలోని సల్కర్‌పేట్ గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్ నూతన దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం గ్రామస్థులు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్పను మర్యాదపూర్వకంగా కలిసి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గ్రామంలో విగ్రహ ఏర్పాటు కోసం ప్రజలు విరాళాల సేకరణ చేపట్టిన విషయాన్ని డాక్టర్ వెన్న ఈశ్వరప్ప దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు. సల్కర్‌పేట్ గ్రామానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించే పూర్తి బాధ్యత తనదేనని, అవసరమైన సహకారాన్ని అందించి త్వరలోనే విగ్రహ ఏర్పాటు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీక అని పేర్కొన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశసేవ, సమాజ సేవలో ముందుండాలని సూచించారు. చారిత్రక మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు గ్రామ ప్రజలు ఐక్యంగా విగ్రహ ఏర్పాటు కోసం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఇచ్చిన హామీతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

**- శ్రీ ఆది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతం**





**కోయిలకొండ, జూలై 29 (ప్రజాజ్యోతి):**

ఆషాఢ శుద్ధ వ్యాస పౌర్ణమి సందర్భంగా కోయిలకొండ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకం, తమలపాకుల అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో శ్రీరామ సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సామాజిక సేవకర్త వింజమూరు కె. రాములు, నాయకులు భీమయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తులు గురుపౌర్ణమి వేడుకలను భక్తి భావంతో జరుపుకున్నారు.

# ఓటు హక్కు కోల్పోకుండా వెంటనే ఎస్ఐఆర్ ఫారాలు సమర్పించండి

**-ఆగస్టు 1లోపు ఫారాలు అందజేయాలి : జడ్చర్ల మున్సిపల్ కమిషనర్**

**- జూలై 30న మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక డ్రైవ్**

**జడ్చర్ల, జూలై 29 (ప్రజాజ్యోతి):**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల సేకరణ, ధృవీకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోకుండా వెంటనే ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 3, 2026తో ఎస్ఐఆర్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తికానున్నందున, అర్హులైన ఓటర్లు ఆగస్టు 1, 2026లోపు తమ ఫారాలను సంబంధిత అధికారులకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. ఆగస్టు 3 తర్వాత సమర్పించే ఫారాలను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పరిగణనలోకి తీసుకోదని స్పష్టం చేశారు. అందువల్ల చివరి వరకు వేచి ఉండకుండా వెంటనే ఫారాలు సమర్పించాలని కోరారు.

ఇప్పటివరకు ఎస్ఐఆర్ ఫారాలు సమర్పించని వారి సౌకర్యార్థం జూలై 30 (గురువారం) ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హ ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలందరూ ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

35

